

తెలుగు దిన పత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

## నిజామాబాద్

మంగళవారం 27 ఫిబ్రవరి 2024 పేజీలు 8





ప్రతి అక్షరం - ప్రజల కోసం

ప్రజాజ్యోతి

తెలుగు దినపత్రిక

జర్నలిస్టులు కావలెను

మీకు "రాసే దమ్ముందా...? అయితే రండి...

ఎవరికి కోమ్ముకాయకుండా నిజాన్ని నిర్భయంగా వార్తలు రాసే దమ్ముందా..? అయితే రండీ కలిసి పనిచేద్దాం. 16 ఏళ్లుగా నిరంతరంగా ప్రజల గొంతుకై నడుస్తున్న "ప్రజాజ్యోతి" దిన ప్రతిక కుటుంబంలో పనిచేద్దాం ఎలాంటి టార్గెట్లు, ఒత్తిడి లేకుండా స్వేచ్ఛగా జర్నలిస్టుగా వెలుగొందుదాం.

- డిజిటల్ మిడియాలో ఎప్పటికప్పుడు వార్తలను ప్రజల ముందు ఉంచుతుదాం.
- నిజామాబాద్ ఉమ్మడి జిల్లా ప్రత్యేకం 12 పేజీలతో మీ ముందుకు వస్తుంది.

నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాలోని అన్ని డివిజన్ స్థాయి, నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, బోధన్, ఆర్మూర్, బాన్సువాడ, జుక్కల్, ఎల్లారెడ్డి నియోజకవర్గ (ఆర్.సి) స్థాయి రిపోర్టర్లు కావలెను. నిజామాబాద్ సిటి, నిజామాబాద్ కలెక్టరేట్, నిజామాబాద్ క్రైం, నిజామాబాద్ రూరల్, మోపాల్, ఇందల్‌వాయి, జక్రాన్‌పల్లి, వేల్పూర్, కమ్మర్‌పల్లి, ఏర్గట్ల, ముప్కాల్, మెండోరా, ఆర్మూర్ టౌన్, ఆర్మూర్ రూరల్, నవీపేట్, బోధన్ టౌన్, బోధన్ రూరల్, సాలూరా, వర్ని, పోతంగల్, మోస్రా, చందూర్ మండలాల్లో పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను. వారి వారి అర్హతుల,అవగాహనను బట్టి గౌరవ వేతనం ఇవ్వబడును.

www.prajajyothinews.com www.epaperprajajyothinews.com

సంప్రదించవలసిన నెంబర్లు : ఎడ్ల సంజీవ్ బ్యూరో ఇంచార్జ్ నిజామాబాద్ ఉమ్మడి జిల్లా. సెల్: 9059330305


# రెవెన్యూ శాఖను మరింతగా పటిష్టపరుస్తాం





## ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, భూపతి రెడ్డి

### రెవెన్యూ అసోసియేషన్ సేవలను కొనియాడిన ఎమ్మెల్సీ మహేష్ కుమార్

### అట్టహాసంగా డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 26:** ప్రభుత్వ కార్యక్రమాల అమలులో క్రియాశీలక పాత్ర పోషిస్తూ నిరంతరం ప్రజల సేవలో నిమగ్నమై ఉండే రెవెన్యూ శాఖను మరింతగా బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ హామీ ఇచ్చారు. నిజామాబాద్ జిల్లా రెవెన్యూ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2024 డైరీ, క్యాలెండర్ల ఆవిష్కరణ కార్యక్రమం సోమవారం సాయంత్రం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో అట్టహాసంగా జరిగింది. అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రమన్ అధ్యక్షతన జరిగిన ఈ

మిగతా 2లో..



## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలే మా ప్రాణం.. మా ఊపిరి...

### కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం...

### బీఆర్ ఎస్ ప్రభుత్వ హయంలో ప్రజలు నష్టపోయారు...

### బోధన్ శాసన సభ్యులు పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి...

**రుద్రూర్, ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి) :** కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలే మా ప్రాణం.. మా ఊరిపి అని, బీఆర్ ఎస్ ప్రభుత్వ హయంలో ప్రజలు నష్టపోయారని బోధన్ శాసనసభ్యులు పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి అన్నారు.

మిగతా 2లో..



## రోడ్ల పై ధాన్యాలు ఆరబోయద్దు

**ముప్కాల్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 26:**



మండల ప్రజలకి రోడ్ పైన ఎటువంటి ధాన్యాలు అరబోయకుడదని ముప్కాల్ ఎస్ ఐ భాస్కర చారి సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రోడ్ ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటాయని పదే పదె చెప్పిడం జరిగింది. రోడ్ ప్రమాదాలు పైన అవగాహన కార్యక్రమాలు చేపిట్టిన కూడా రైతులు వినడం లేదు. దేశానికి అన్నం పెట్టే రైతు, సామాన్య ప్రజల ప్రాణాలు తీసే రాక్షసుడు కాకూడదు. రేపటి నుండి రోడ్ పైన ధాన్యం ఆరబోసిన మరియు రాళ్లు పెట్టిన అట్టి వారి పైన క్రిమినల్ కేసులు వేయబడునని వారు తెలిపారు.



## నందమూరి తారక రామారావు బాటలోనే నడవాలి

### రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు

**కోటగిరి, ఫిబ్రవరి26, ప్రజా జ్యోతి,** కోటగిరి మండల కేంద్రంలో శ్రీ నందమూరి తారక రామారావు విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా విచ్చేసిన వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు సోమవారం విగ్రహాన్ని ఆవిష్కరించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నందమూరి తారక రామారావు ఆయన బాటలో నడవడానికి కొంతమంది ప్రయత్నం చేస్తే సమాజంలో ఉన్నటువంటి ఈనాటి రుగ్మతలకు కొంతైనా సరే మనం సరిదిద్దుకునే అవకాశం వస్తాదేమో అన్న ఆశతో నే

మిగతా 2లో..

## ఆటోను ఢీ కొన్న ఎమ్మెల్యే కాన్వాయ్...

### తృటిలో తప్పిన ప్రమాదం....

**రుద్రూర్, ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి) :**



రుద్రూర్ మండలంలోని లింగంపల్లి శివారులో సోమవారం బోధన్ ఎమ్మెల్యే కాన్వాయ్ ఆటోను ఢీకొట్టింది. ఈ ఘటనలో తృటిలో ప్రాణాపాయం తప్పింది. బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కోటగిరి మండలంలో ఒక కార్యక్రమంలో పాల్గొనడానికి కాన్వాయ్ తో వెళ్తుండగా ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఆటో పల్టి కొట్టింది. కారు స్పీడ్ లో ఢీ కొట్టడంతో కారులోని ఎయిర్ బ్యాగ్స్ తెరుచుకున్నాయి. ఆటో డ్రైవర్ కు గాయాలు కాగా అతన్ని ఆసుపత్రికి తరలించినట్లు తెలిసింది. ఈ ప్రమాదం గురించి రుద్రూర్ ఎస్సై మహేందర్ ను వివరణ కోరగా ప్రమాదం ఘటన వాస్తవమేనని, డ్రైవర్ కు గాయాలు కాగా ఆసుపత్రికి తరలించింది వాస్తవమేనని అన్నారు. కానీ ఎలాంటి పిర్యాదులు రాలేదని తాము బందోబస్తు విధుల్లో ఉన్నానని ఎస్సై తెలిపారు.

# రెవెన్యూ శాఖను మరింతగా పటిష్టపరుస్తాం

(మొదటిపేజీ తరువాయి..)
కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బోధన్ శాసనసభ్యులు పి సుదర్శన్ రెడ్డి, నిజామాబాద్ రూరల్ శాసనసభ్యులు భూపతి రెడ్డి, శాసనమండలి సభ్యులు మహేష్ కుమార్ గౌడ్, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత తదితరులు హాజరై డైరీ, క్యాలెండర్ లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, భూపతిరెడ్డిలు మాట్లాడుతూ, రెవెన్యూ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రితో పాటు సంబంధిత రెవెన్యూ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి చొరవ చూపుతామని అన్నారు. ముఖ్యంగా దూర ప్రాంతాలకు బదిలీ అయిన వీఆర్ఏ లను సొంత జిల్లాకు తిరిగి పోస్టింగ్ కల్పించేలా తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఇతర శాఖలలో నియమించబడిన వీఆర్వోలను తిరిగి రెవెన్యూ శాఖలో సర్దుబాటు చేసేలా ముఖ్యమంత్రిని కోరుతామని తెలిపారు. ఉద్యోగుల పట్ల తమ ప్రభుత్వం సానుకూల దృక్పథంతో ముందుకెళు తుందని అన్నారు. అందులోనూ అత్యంత కీలకమైన రెవెన్యూ శాఖ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతుందన్నారు. రెవెన్యూ ఉద్యోగులు సైతం అంకితభావంతో పనిచేస్తూ ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా కృషి చేయాలని సూచించారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ, జిల్లా యంత్రాంగం ద్వారా అమలు చేసే కార్యక్రమాలలో రెవెన్యూ శాఖకు చెందిన ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకంగా ఉంటుందన్నారు. ఏ కార్యక్రమమైనా సమర్థవంతంగా అమలు జరగాలంటే రెవెన్యూ శాఖ తోడ్పాటు అవసరం అవుతుందని, అందుకే జిల్లా పాలనాధికారులు ప్రభుత్వ కార్యక్రమాల అమలులో రెవెన్యూ ఉద్యోగులను భాగస్వామ్యం చేస్తారని చెప్పారు. రెవెన్యూ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు ప్రస్తావించిన సమస్యలలో తమ పరిధిలో ఉన్న వాటిని సత్వరమే పరిష్కరిస్తామని అన్నారు.

### రెవెన్యూ ఉద్యోగుల సంఘం సేవలు భేష్ : ఎమ్మెల్సీ మహేష్ కుమార్


కాగా, రెవెన్యూ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో స్వచ్ఛంద సంస్థను నెలకొల్పి వివిధ వర్గాల వారికి అందిస్తున్న సేవలు ఎంతో భేషుగ్గా ఉన్నాయని శాసనమండలి సభ్యులు మహేష్ కుమార్ గౌడ్ ప్రశంసించారు. నిరుపేద కుటుంబాలకు చెందిన ఇద్దరు విద్యార్థులకు వారు వైద్య విద్యను అభ్యసించేందుకు రెవెన్యూ అసోసియేషన్ తోడ్పాటును అందిస్తున్న విషయాన్ని ప్రస్తావించిన మహేష్ కుమార్ గౌడ్, వారికి తనవంతుగా కూడా లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందిస్తానని ప్రకటించారు. ఈ సందర్భంగా రెవెన్యూ ఉద్యోగుల సంఘం బాధ్యులు ఎమ్మెల్సీకి కృతజ్ఞతలు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ ఉద్యోగుల సంఘం ప్రతినిధులైన కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, వేణు, శ్రీనివాసరావు, నాగార్జున, ప్రభు, శ్రీధర్, శశి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలే మా ప్రాణం.. మా ఊపిరి...

(మొదటిపేజీ తరువాయి..)
సోమవారం రుద్రూర్ మండల కేంద్రంలోని శశిరేఖ గార్డెన్ ఫంక్షన్ హాల్లో బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, బాన్సువాడ నియోజకవర్గ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి సమక్షంలో రుద్రూర్ మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇందూరి చంద్రశేఖర్, మండల అధ్యక్షులు తోట అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో పలువురు బీఆర్ ఎస్ పార్టీ నుండి భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఏం చేసిందని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో ప్రజలకు మంచి జరుగుతుందని అన్నారు. ప్రతి కార్యకర్తకు ఎల్లప్పుడూ అండగా ఉంటామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీ పథకాలల్లో భాగంగా ప్రస్తుతం నాలుగు పథకాలు ప్రజలకు అందుతున్నాయన్నారు. మరో రెండు పథకాలను అతి త్వరలో ప్రారంభించనున్నారని వివరించారు. బాన్సువాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడం వేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని, ఏనుగు రవీందర్ రెడ్డిని, మానాల మోహన్ రెడ్డిని శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మానాల మోహన్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు ఎలమంచిలి శ్రీనివాసరావు, తహెర్ బిన్ అందాన్, డా.ఉజ్వల్ రెడ్డి, ప్రతాప్ సింగ్, కూనిపూర్ రాజా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి కి స్వర్ణఖడ్గ బహుకరణ

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 26:** ఇందూర్ పట్టణం అయ్యప్ప మందిరంలో శ్రీ శ్రీ జగత్ గురు శంకరచర్య విద్యారణ్య భారతి హంపి పీఠదిపతులచే నిర్వహించిన చండిహోమం లొ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గారులి పాల్గొనడం జరిగింది అనంతరం పూజ కార్యక్రమంలో పాల్గొని అనంతరం స్వామివారికి స్వర్ణఖడ్గం బహుకరించడం జరిగింది,ఈ సందర్భంగా ధన్ పాల్ గారు మాట్లాడుతు ఈ పుణ్యకార్యంలో భాగం కావడం సంతోషంగా ఉందన్నారు,హర హర సుతుని ఆశీర్వాదంతో ఇందూర్ ప్రజలందరు సుఖసంతోషాలతో, అష్టఐశ్వర్యాలతో, ఆరోగ్యంగా ఉండాలని వేడుకోవడం జరిగిందన్నారు, ఈ మహా కార్యాన్ని తలపెట్టి,విజయవతంగా పూర్తి చేసిన ఆలయ కమిటీ & భక్తులందరికి శుభాకాంక్షలు తెలిపారు, స్వర్ణఖడ్గనికి ధన్ పాల్ గారు తన వంతుగా ఐదు లక్షల రూపాయలు స్వామివారి స్వర్ణఖడ్గనికి సమర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్,మేయర్ దండు నీతూ కిరణ్,బీజెపి జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మీనారాయణ, అసెంబ్లీ కన్వీనర్ లింగం ,భక్తవత్సలం ఆలయ కమిటీ చైర్మన్, సురేష్ గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నందమూరి తారక రామారావు బాటలోనే నడవాలి

(మొదటిపేజీ తరువాయి..)
ఆయన ఆశతోనే ఏ పార్టీలో ఉన్న ఏ పదవుల్లో ఉన్న నిజాయితీగా నిబద్ధతతో ఆయనకు ఉన్నటువంటి ఆలోచనల ప్రకారమే రాజకీయాలు ఉంటాయి తప్ప ఎక్కడా కూడా ఎన్టీఆర్ మనుషులు ఎన్టీఆర్ ద్వారా వచ్చిన మనుషులు చి చి అనిపించుకోరు శభాష్ అనిపించుకుంటారు అని ఆయన తెలియజేశారు ఆయన నటన పెద్ద కళాకారుడైనప్పటికీ ఆయన ఆత్మ రైతుల మీద ఉండేది ఆనాడు ఆయన రాజకీయాల్లోకి వచ్చినప్పుడు రైతు బాంధవుడుగా రైతులందరూ అభిమానించారు తలపాక కట్టుకొని రైతు కనబడితే ఆగి భుజం మీద చేయి వేసి నాన్న నీకేం కావాలని చెప్పి ఒక ఆత్మీయ రాజకీయ నాయకుడని ఎన్టీ రామారావు రైతులకు ఇబ్బంది కలిగితే ఎన్ని ఇబ్బందులు ఉన్నా రైతుల కోరిక నెరవేర్చేందుకు కృషి చేసిన మహనీయుడు అని ఆయన అన్నారు ఈ వర్గం ఆ వర్గం ఆ మతం ఏ మతం అని చూడకుండా తెలుగు ప్రజలే నా కుటుంబమని చెప్పారు సమాజమే నా దేవాలయం అని చెప్పారు పేదవాడ నా దేవుడని అందుకనే ఆయనకి వంద సంవత్సరాలు శత జయంతి ఉత్సవాలు జరుపుకున్న ఎన్టీఆర్ ని మర్చిపోతే తెలుగుజాతి అని ఆయన గురించి కొనియాడారు అటువంటి వ్యక్తి తెలుగు జాతికే కాకుండా భారతదేశానికి ప్రపంచవ్యాప్తంగా ఒక తెలుగు వారు ఎవరంటే అది ఎన్టి రామారావు కు దక్కుతుందన్నారు .

ఈనాడు ఒక పేరు అంటే ఎన్టీ రామారావు గారి అని ఆయన నటన కౌసల్యుడు కావచ్చు రాజకీయాల్లో పరిపాలనలో కావచ్చు ఆయన ఏ రూపంలో ఉన్న ఒక ఎన్టీఆర్ ని చూడొచ్చు అని ఆయన వివరించారు ఆనాటి శ్రీరామచంద్రుడైన ఈనాటి ముఖ్యమంత్రి అయిన మనం చూడగలిగేది ఎన్టీ రామారావు గారి విగ్రహంలోని అటువంటి పార్టీలో పుట్టినటువంటి మేము ఆయన ఆశల కోసమే పనిచేసి ఆయన ఆలోచనలతోటి ముందుకు నడిచి ఎంతో కొంత ఈ వ్యవస్థలో ఆయన కోరిక మేరకు తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తామన్నారు మీ కోరిక మేరకు వ్యవసాయ కళాశాలను తీసుకొస్తానని ప్రయత్నం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, బిజెపి మాజీ ఎమ్మెల్యే ఎండల లక్ష్మీనారాయణ, మాజీ ఎమ్మెల్యే ఏనుగుల రేవంత్ రెడ్డి, ఎంపీ బీబీ పాటిల్, మాజీ మంత్రి మండల వెంకటేశ్వరరావు, మహిళా నాయకురాలు అట్లూరి రమాదేవి, బోధన్ మున్సిపల్ చైర్మన్ సునీత, ఎంపీపీ వల్లేపల్లి సునీత శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ జెడ్పిటిసి శంకర్, పతంగల్ సహకార సంఘం అధ్యక్షులు డాక్టర్ సునీల్ కుమార్ చౌదరి, కోటగిరి ఎంపిటిసి కొట్టం మనోహర్, యమునా పార్వతి, గంగాధర్ దేశాయి, వివిధ గ్రామాల నుంచి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపివి రైతుల అణచివేత విధానాలు

### దారుణంగా వ్యవహరిస్తున్నారన్న నారాయణ

### రైతులకు మద్దతుగా అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన

హైదరాబాద్,ఫిబ్రవరి26 :రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర ఇవ్వాలని కోరుతూ ఢిల్లీ సరిహద్దులలో శాంతియుతంగా ఆందోళన చేస్తున్న రైతులపై మోదీ ప్రభుత్వం క్రూరమైన అణచివేతకు పాల్పడుతుందని సీపీఐ జాతీయ కార్యదర్శి డా.కె. నారాయణ తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతుల బాధల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. రైతుల నిరసనకు వ్యతిరేకంగా మోదీ ప్రభుత్వ భారీ పోలీసు-సైనిక అణిచివేతను నిరసిస్తూ ట్యాంక్ బండ్ అంబేదర్ విగ్రహం వద్ద సోమవారం సీపీఐ భారీ ప్రదర్శన నిర్వహించింది. సీపీఐ శ్రేణులు ఎర్ర జెండాలు, ప్లకార్డులు చేతబూని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేస్తూ, ఆందోళనలు చేస్తున్న రైతు సమాజానికి సంఘీభావం తెలిపారు. ఈ నిరసనలో డా.కె. నారాయణతోపాటు సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి, సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పశ్యపద్మ, కలవేణి శంకర్, ఎన్. బాలమల్లేష్, ఈటీ నరసింహ, సీపీఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్.ఛాయాదేవి, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాల్మాకుల జంగయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ.. రైతుల ఆందోళనను అణిచివేయాలనే ధోరణితో మోదీ ప్రభుత్వం ముందుకుసాగుతుందని, పోలీసులతో పాశవికంగా దాడులు చేయిస్తూ హత్యాకాండను సృష్టిస్తుందని ఆరోపించారు. పంజాబ్-హర్యానా సరిహద్దులో నిరసన తెలుపుతున్న రైతుపై జరిగిన పోలీస్ కాల్పుల్లో శుభకరన్ సింగ్ అనే రైతు మృతి ఘటనపై కేంద్ర ప్రభుత్వంపై హత్య కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామన్న ప్రధాని మోదీ తప్పుడు వాగ్దానాలు చేసి, రైతులను పరిగణనలోకి తీసుకోకుండా రైతు వ్యతిరేక చట్టాలను ప్రయోగించి బడా వ్యాపారులకు వ్యవసాయాన్ని అప్పగించే ప్రయత్నాలను బీజేపీ ప్రభుత్వం చేస్తుందని మండిపడ్డారు. పంటలకు కనీస మద్దతు ధరపై కేంద్రం చట్టపరమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించకుంటే దేశ వ్యాప్తంగా ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# మరో ముగ్గురు ఐపిఎస్‌ల బదిలీ

### హైదరాబాద్‌లో ఏడుగురు ఇన్‌స్పెక్టర్లకు స్థానచలనం

హైదరాబాద్,ఫిబ్రవరి26 :రాష్ట్రంలో ఐపీఎస్ అధికారుల బదిలీలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా మరో ముగ్గురు ఐపీఎస్ ఆఫీసర్లు బదిలీ అయ్యారు. మల్టీజోన్-1 ఐజీగా రంగనాథ్, టీఎస్ న్యాబ్ ఎస్పీగా శరత్ చంద్ర పవార్, ఆర్గనైజేషన్స్ ఐజీగా విశ్వప్రసాద్ నియామకం అయ్యారు. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇదిలావుంటే హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్న ఏడుగురు ఇన్‌స్పెక్టర్లను బదిలీ చేస్తూ పోలీస్ కమిషనర్ శ్రీనివాస రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. గోపాలపురం ఎస్‌హెచ్ఓ తవిటి నర్సింగ్ రావును చార్మినార్ ట్రాఫిక్ ఎస్‌హెచ్ఓగా బదిలీ చేశారు. మల్టీ జోన్ 2లో ఉన్న పి.శ్రీకాంత్ రెడ్డిని గోపాలపురం ఎస్‌హెచ్ఓగా నియమించారు. డొంగరి శ్రీనివాస్‌రావును ఎస్‌బికి అటాచ్ చేశారు. మారేడుపల్లి ఎస్‌హెచ్ఓగా వెంకటేష్‌ను, చాదర్‌ఘాట్ ఇన్‌స్పెక్టర్‌గా సంధ్యాల సైదులు, గోపాలపురం ట్రాఫిక్ ఎస్‌హెచ్ఓగా వెంకటరాములు, చాదర్‌ఘాట్ ఇన్‌స్పెక్టర్ ప్రకాష్ రెడ్డిని జోన్‌కు సరెండర్ చేశారు. బదిలీ అయిన వారు వెంటనే రిలీవ్ అయి వారికి కేటాయించిన స్థానాల్లో చేరాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీనివాస రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

## నాళేశ్వర్ శివాలయాన్ని సందర్శించిన మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత



**నవీపేట, ప్రజాజ్యోతి , ఫిబ్రవరి –26**

నవీపేట మండలం నాళేశ్వర్ లో కల పురాతణ శ్రీ రాజరాజేశ్వర ఆలయాన్ని సోమవారం మాజీ ఎమ్మెల్సీ ,మాజీ ఎమ్మెల్యే ఆకుల లలిత సందర్శించారు . ఈ సందర్భంగా ఆమె ప్రత్యేక పూజలు ,అభిషేఖం నిర్వహించారు . గ్రామంలోని మున్నురుకాపు వర్గం ప్రతినిధులైన బినోల సొసైటీ చైర్మన్ మగ్గరి హనుమాండ్లు ,మాజీ సర్పంచ్ ద్యాగ సరీన్ , చిన్నదొడ్డి ప్రవీణ్ ,కాశి సంపత్ , తోట పోతన్న ,సుదాకర్ , సురెష్ , మొహన్ , రాకేశ్ , రాజ తదితరులు ఆమెను శాలువాతో సత్కరించారు . శివరాత్రి హుత్సవాల గోడప్రతులను అవిష్కరించారు . ఈ సందర్భంగా లలిత మాట్లాడుతు ఆలయ అభివృద్దికి తనవంతు సహకారాలను అందచేస్తానన్నారు.

## M.p కర్యక్రమన్ని భాహిష్కరించిన జర్నలిస్టులు



బోధన్ 26పిబ్రవరి (ప్రజా జ్యోతి ) :

రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి శంకుస్థాపన కార్యక్రమంలో జర్నలిస్టులకు తగిన గౌరవం దక్కలేదని లేదని జర్నలిస్టులు నిరసనకు దిగారు. సోమవారం దేశవ్యాప్తంగా ప్రధాని నరేంద్ర మోడీ పర్చువల్గా ప్రారంభిస్తున్న రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి కార్యక్రమ శంకుస్థాపన సందర్భంగా బోధన్ పట్టణంలోని గాంధీపార్కు వద్ద జరిగే శంకుస్థాపన కార్యక్రమానికి జిల్లా ఎంపీ అరవింద్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి సంబంధించి జర్నలిస్టులకు సమాచారం ఇవ్వకపోయినా స్థానికంగా అభివృద్ధి కార్యక్రమంలో భాగస్వాములవ్వాలన్న ఉద్దేశంతో జర్నలిస్టులు కార్యక్రమంలో పాల్గొన్నా అక్కడ తగిన గౌరవం, గుర్తింపు ఇవ్వకపోవడంతో ఎంపి కార్యక్రమాన్ని బహిష్కరించి జర్నలిస్టులు వెనుతిరిగారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమం ఏర్పాటు చేసినప్పటికీ జర్నలిస్టులకు కనీస గౌరవం ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంపీ వచ్చి పాల్గొన్నప్పటికీ జర్నలిస్టులకు కూర్చోవడానికి కుర్చీలు ఇవ్వకపోవడం, తగిన గౌరవం ఇవ్వకపోవడం, ఈ విషయమై ఎంపీ సైతం పట్టించుకోకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విధానం కొనసాగితే జర్నలిస్టుల ఉనికికి తీవ్ర ప్రమాదమని ఆందోళన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో జర్నలిస్టుల పట్ల అధికార, అనధికార కార్యక్రమాలలో అవమానకరంగా వ్యవహరిస్తే చూస్తూ ఊరుకోమని ఈ సందర్భంగా హెచ్చరించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియా నాలుగో స్తంభంగా ఉంటుందని అన్నారు. బాధ్యతాయుతంగా వర్కింగ్ జర్నలిస్టులుగా పనిచేస్తున్నామని గుర్తు చేశారు. జర్నలిస్టులకు గౌరవం, ఆదరణ ఉండాలో ఆ విధంగా లేకపోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు నాయకులు గడ్డం గంగులు, సాగిరాజు బలరామ రాజు, సూర్యప్రకాష్, మహమ్మద్ అహ్మద్, పావులూరి సాంబశివరావు, రాము, నల్వాల కృష్ణా, నల్వాల విజయ్, శ్రీనివాస్, బండారి సాయిలు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ న్యాయ విద్యార్థుల రాష్ట్ర కన్వీనర్ గా రాచకొండ విగ్నేష్ ఎన్నిక

### *తెలంగాణ రాష్ట్రంలో న్యాయవిద్యను అభ్యసిస్తున్న ప్రతి విద్యార్థికి 15000 స్టైఫండ్ నీ రాష్ట్ర ప్రభుత్వం అందించాలి : లా సబ్ కమిటీ డిమాండ్*



**తెలంగాణ యూనివర్సిటీ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 26:** రాష్ట్ర న్యాయ విద్యార్థుల కన్వెన్షన్ హైదరాబాదులో నిన్న స్థానిక ముషీరాబాద్ కన్వెన్షన్ హాల్ లో నిర్వహించడం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా స్టేట్ బార్ కౌన్సిల్ మెంబర్ కొల్లి సత్యనారా గారు కావడం జరిగింది. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ న్యాయ విద్యార్థుల (లా) రాష్ట్ర కన్వీనర్ గా తెలంగాణ యూనివర్సిటీ కి చెందిన లా ఫైనల్ ఇయర్ విద్యార్థి రాచకొండ విగ్నేష్ ఎన్నిక కావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయ విద్యార్థుల సమస్యలపై భవిష్యత్తులో పోరాటాలకు కర్తవ్యాలను రూపొందించామని అదేవిధంగా 11 తీర్మానాలను ఆమోదించినట్లుగా తెలిపారు. అదేవిధంగా కేరళ కర్ణాటక తరహాలో లా విద్యార్థులకు 15000 స్టైల్ ఫండ్ రెండేళ్ల పాటు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా న్యాయ కళాశాలలో ప్రొఫెసర్ల రిక్రూట్మెంట్ లేక పోవడం, మరియు మూట్ కోర్టు ల ను ప్రతి కళాశాలలో ఏర్పాటు చేయాలని అన్నారు. నాపై పెట్టిన బాధ్యతను సక్రమంగా నిర్వహించి లా విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా న్యాయ కళాశాలలు సందర్శించి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి భవిష్యత్తు కాలంలో అందజేస్తామని న్యాయ విద్యార్థుల డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించేటట్టుగా కృషి చేయాలని అన్నారు.



## C.C పనులు ప్రారంబం

బోధన్ .26పిబ్రవరి .(ప్రజా జ్యోతి ) :

బోధన్ మండలం ఉట్ పెల్లి గ్రామనికి మంజురైన 14 వ ఆర్థిక సంఘం నిధులతో సొమవారం రొజు గ్రామంలో CC డ్రైన్ పనులను ఉట్ పల్లి MPTC దియావత్ HB పిరుబాయినారాయణ గారు ప్రారంభించారు ఇట్టి నిధుల మంజూరి కొరకు సహకరించిన బోధన్ mla సుదర్శన్ రెడ్డి కి ధన్యవాదములు ఇట్టి కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ఉత్తురు కృష్ణ మాజీ కో అప్సన్ సభ్యులు డి. వి సంతోష్ మరియు గ్రామస్తులు మంగురామ్ , చార్లీ , సుమన్, ఫజల్ ఖాన్, వాహెద్ మరియు గ్రామ యువకులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ హెల్పర్లకు పాత పద్ధతిలో నియామకాలు జరపాలని బకాయి వేతనాలు చెల్లించాలని కలెక్టరేట్ వద్ద ధర్నా



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 26:**

జిల్లా కలెక్టరేట్ వద్ద అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించటం జరిగింది ఈ ధర్నా హాజరైన అంగన్వాడి యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఏ రమేష్ బాబు సిఐటియు జిల్లా అధ్యక్షులు శంకర్ గౌడ్ అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షులు కైరి దేవగంగు మాట్లాడుతూ స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఈ మధ్యకాలంలో 9 అంగన్వాడీ ఉద్యోగుల పోస్టులు ఖాళీలు ఉన్నాయని ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిన వెంటనే భర్తీ చేస్తామని ప్రకటించేందుకు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ అదే సమయంలో అంగన్వాడి ప్రమోషన్ సౌకర్యాన్ని కల్పించటానికి విద్యార్హతను 10 తరగతి ఉన్నదాన్ని ఇంటర్ కు మార్చారని దీనివల్ల అనేక సంవత్సరాల నుండి పనిచేస్తున్న హెల్పర్లు సౌకర్యానికి దూరమయ్యే పరిస్థితి ఉందని ఏ నిర్ణయాన్ని ప్రభుత్వం తక్షణం ఉపసంహరించుకొని పాత పద్ధతుల్లో నియామకాలు జరపాలని ప్రమోషన్ వయస్సును 50 సంవత్సరాలకు పెంచాలని డిమాండ్ చేయడం జరిగింది గత ప్రభుత్వం 2022లో విద్యారతను



ఇంటర్ గా మార్చిందని దీనివల్ల ఉన్న అంగన్వాడీ ఆయాలకు ప్రమోషన్ నష్టపోయి కొత్తవారికి అవకాశాలు కల్పించటం మూలంగా అనుభవం ఉన్న పాత వారికి నష్టం జరుగుతుందని వారు విమర్శించారు అనేక సంవత్సరాల నుంచి అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు సేవలందించే హెల్పర్లు రెగ్యులర్ ఎంటర్ ఎలా చేస్తారని పక్కనున్నటువంటి ఆంధ్రప్రదేశ్ కర్ణాటక తదితర అనేక రాష్ట్రాల్లో భారత ప్రకారమే ప్రమోషన్ ఇస్తున్నారని వారు తెలియజేశారు అదేవిధంగా గత మూడు నెలలుగా బకాయి ఉన్న వేతనాలను మరియు సమ్మె కాలంలో 24 రోజుల వేతనాన్ని వెంటనే చెల్లించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి స్వర్ణ, జిల్లా కోశాధికారి చంద్రకళ జిల్లా ఉపాధ్యక్షులు మంగాదేవి, శివరాజమ్మ, నాయకులు వాణి, గోదావరి, యమునా, సునంద, లక్ష్మి, రాజ్యలక్ష్మి మరియు వివిధ ప్రాజెక్టుల నాయకులు ఆయాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ చదువుతున్న విద్యార్థులకు తక్షణమే డిగ్రీ మెమోలు ఇవ్వాలి - నసుయ్



**తెలంగాణ యూనివర్సిటీ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 26:**

తెలంగాణ విశ్వవిద్యాలయంలోని అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్లో నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా (NSUI) ఆధ్వర్యంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా యూనివర్సిటీ NSUI అధ్యక్షుడు కొమిర శ్రీశైలం మాట్లాడుతూ తెలంగాణ విశ్వవిద్యాలయంలోని ఇంటిగ్రేటెడ్ చదువుతున్నటు వంటి విద్యార్థులకు యూనివర్సిటీలో ఉన్నటువంటి అధికారులు వారి డిగ్రీ మేము ఆపడం సమంజసం కాదు. గ్రూప్ వన్ నోటిఫికేషన్ పడినందున వారి డిగ్రీ మెమోలు డిగ్రీ అయిపోయిన విద్యార్థుల మెమొలు వారివి వాళ్లకు ఇవ్వాలని, అదేవిధంగా గతంలో జరిగినటువంటి లేడ్జార్ బుక్కులో విద్యార్థులపై అక్రమంగా వేసినటువంటి బిల్లులను తక్షణమే తొలగించాలని యూనివర్సిటీ రిజిస్టర్ గారికి విద్యార్థులంతా అధిక సంఖ్యలో వెళ్లి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ NSUI ఉపాధ్యక్షుడు మహేష్, కార్యదర్శి బాణోత్ సాగర్ నాయక్, విద్యార్థులు నవీన్, లక్ష్మణ్, వినయ్, నితీష్, రాహుల్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# కాంగ్రెస్ బాట పడుతున్న పలువురు నాయకులు

**నవీపేట ,ప్రజాజ్యోతి , ఫిబ్రవరి –26 .**

బోధన్ నియొజకవర్గ పరిధిలోని నవీపేట మండలంలో పలువురు భాజపా నాయకులతోపాటు భారాస కు చెందిన నాయకులు " కారు" దాగి కాంగ్రెస్ బాట పట్టేందుకు ఉత్సుకత చూపుతున్నారు . తుంగిణి గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు మాణికేశ్వర రావు ఎమ్మెల్యే సుదర్శన రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు .ఆయన టీఆరెస్ హయాంలో మండల రైతు సమన్వయ సమితి చైర్మన్ గా కొనసాగగా ఎన్నికల ముందు భాజపా లో చేరారు . కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో బాజాపా కి బైబై చెప్పి కాంగ్రెస్ లో చేరారు . గత వారం రొజుల క్రితమే మండల జడ్పిటీసి సబిత ,ఆమె భర్త బుచ్చన్న , నవీపేట ఎంపీటిసి మీన , వార్డ్ సభ్యులు నవీన్ రాజ్ ,లింగాపూర్ తాజామాజీ సర్పంచ్



సాయిలు , మట్టయ్య ఫారం సర్పంచి రాము తొపాటు పలువురు బీఆరెస్ కు గుడ్ భై చెప్పి ఎమ్మెల్యే సమక్షం లో కాంగ్రెస్ కండువా కప్పు కున్నారు .. ఇదిలా ఉండగా ఇటీవల జరిగిన ఎన్నికల ప్రచారంలో అప్పటి ఎమ్మెల్యే షకీల్ ను పొగడ్తలతో ముంచెత్తి కాంగ్రెస్ అభ్యర్థి సుదర్శన రెడ్డి ని తీవ్ర స్థాయిలో విమర్శించిన భారాస నాయకులు ,వివిధ పదవులలో ఉన్నవారు నేడు కాంగ్రెస్ లో చేరెందుకు ఆసక్తి చూపుతూ ఎమ్మెల్యే వద్దకు రాయబారాలు పంపుతున్నట్లు తెలిసింది ..కాగా ఎమ్మెల్యే నుండి వారి చేరిక పట్ల సానుకూల సంకేతాలు రాకపొవడంతో తటస్థంగా ఉండే పరిస్థితి నెలకొంది.

# కబడ్డీ కి పుట్టినిల్లు ముప్కాల్

### ఎస్ ఐ భాస్కర చారి



**ముప్కాల్ 26 పిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగిన తెలంగాణ స్థాయి ఇంటర్ జిల్లాల సబ్ జూనియర్ బాలికల కబడ్డీ ఛాంపియన్షిప్ లో తృతీయ బహుమతి గెలిచిన జట్టుకు ముప్కాల్ అకాడమీ ఆధ్వర్యంలో గ్రామంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో ఘనంగా సన్మానం చేయడం జరిగింది....వీరికి అంజయ్య ప్రతి విజేతకు 1000 రూపాయలు బహూకరించారు,పంచాయతి సెక్రటరీ విజయ్ ట్రాక్ సూట్ ను బహూకరించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధి గా జిల్లా కబడ్డీ సంఘం ప్రధాన కార్యదర్శి అంద్యాల లింగయ్య పాల్గొని క్రీడాకారులు అత్యున్నత స్థాయికి ఎదగాలని,కబడ్డీ క్రీడాకారులను తయారు చేస్తున్న ముప్కాల్ అకాడమీ బాధ్యులను ప్రశంసించారు.ముప్కాల్ గ్రామం కబడ్డికి పెట్టిన పేరు అని ముప్కాల్ SI భాస్కర చారి తెలిపారు.జిల్లా కబడ్డీ సంఘం ఉపాధ్యక్షులు కబడ్డీ గంగాధర్,పంచాయతీ ఈవో విజయ్ ,అంజయ్య,కబడ్డీ సంఘం సహా కార్యదర్శి PD రాజకుమార్ ,ప్రసాద్ P.ET,KTS ప్రిన్సిపల్ ప్రవీణ్,పుష్పనాత్ టి.సాయన్న, గంగారెడ్డి, సాయులు, హరీష్, శ్రీను,గంగరాజు,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ కౌన్సిలర్



**భోదన్ 26 పిబ్రవరి( ప్రజా జ్యోతి )**
బోధన్ mla సుదర్శన్ రెడ్డి సమక్షంలో బిఆర్ ఎస్ పార్టికి చెందిన కౌన్సిలేర్ పాల్ కాంగ్రెస్ పార్టిలో చెరారు అయననను స్వయంగా mla నే పార్టి కాందువా కప్పి పార్టిలోకి ఆహ్వానించారు.ద

## Bjpలో చేరినా శివ సెనా రాష్ట కర్యకర్శి పసులెటి గోపి



**భోధన్ ,26 పిబ్రవరి (ప్రజా జ్యోతి )**
సొమవారం రోజు నిజామబాద్ పార్లమేట్ సభ్యుడు దర్మ పురి ఆరావింద్ సమక్షంలొ శివ సెనా పార్టి రాష్ట కర్యధర్శి పసులేటి గొపి Bjp పార్టిలొ చెరారు అయన తొ పాటు స్దానిక యువకులు సుమరు 50మంది కుడ పార్టిలొ చెరారు mp సమక్షంలొ పార్టిలొ చెరాడం అనందంగా ఉందాన్నరు గొపి ఈ కర్యక్రమంలొ Bjp రాష్ట కర్యవర్గ సభ్యుడు మెడపటి ప్రకష్ రెడ్డి కుడ ఉన్నరు.

## అమృత్ బారత్ స్టెషన్ పనులను ప్రారంబించిన mp



**బోధన్ 26పిబ్రవరి (ప్రజా జ్యోతి )**
అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా 553 రైల్వే స్టేషన్లు , 1,500 రోడ్డు ఓవర్‌బ్రిడ్జిలు, అండర్‌పాస్‌ల పునరాభివృద్ధికి పునాది రాయి వేయనున్నారు. అందులో భాగంగా బోధన్ లో గల రైల్వే స్టేషన్ వద్ద ఓవర్ బ్రిడ్జ్ శంకుస్థాపన దేశ ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ పాల్గొన్ని మట్లడుతు మొది నాయకత్వంలొ దేశాన్ని అన్ని రంగలలొ ఆబివృద్ది చెసామని అన్నరు విధేశియులు సైతం మెధి జేపం చెస్తున్నరని మరొసారి దేశంలొ Bjp ప్రభుత్వం వస్తుదని అన్నరు అనంతరం బొదన్ mla సుదర్శన్ రెడ్డి మట్లడుతు రాష్టంలొ పెడింగ్ లొ ఉన్న రైల్వె స్టెషన్ పనులను పుర్తి చెయలని కెంద్రన్ని కొరారు ఈ కర్యక్రమంలొ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి గారు, అడ్లురి శ్రీనివాస్ గారు, సీనియర్ నాయకులు నరసింహ రెడ్డి గారు, వారి వెంట జిల్లా కార్యదర్శి సుధాకర్ చారి, వివిధ మండలాల అధ్యక్షులు కొలిపాక బాలరాజు, ప్రవీణ్, మనోహర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాసిని వినోద్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నలుగురి పై కేసు నమోదు

**రెంజల్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 26 :**
దాడి చేసిన ఘటనలో నలుగురి పై కేసు నమోదు చేసినట్లు ఇన్చార్జి ఏఎస్ఐ రవీందర్ తెలిపారు. కథనం మేరకు రెంజల్ మండలంలోని గ్రామానికి చెందిన పల్లెపు వెంకట్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఫిర్యాదుదారుడుపై వ్యక్తిగత కక్షతో దాడి చేసి గాయపరిచిన పల్లెపు హనుమడ్లు, రూప, ఎల్లయ్య, గుండమ్మ నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎఎస్సై పేర్కొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీకి గట్టి షాక్... 17 మంది కౌన్సిలర్లు కాంగ్రెస్ లో చేరిక..



**ఆర్మూర్(ప్రజాజ్యోతి ఆర్.సి)ఫిబ్రవరి 26:**
ఆర్మూర్ బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డికి గట్టి షాక్ తగిలింది. ఆర్మూర్ మున్సిపల్ లోని 17 మంది బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు సోమవారం ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఆర్మూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ మున్నుతో పాటు ఖందేష్ సంగీత శ్రీనివాస్, వన్నెల్ దేవి లావణ్య శ్రీనివాస్, మేడిదాల సంగీత రవి గౌడ్, ఇట్టేడి నర్సారెడ్డి, బండారి ప్రసాద్, కొనపత్రి కవిత కాశీరాం, లిక్కి శంకర్, ఇంతియాజ్, ఆకుల రాము, వనం శేఖర్, సుంకరి ఈశ్వరి రంగన్న, ఆయేషా శిరిన్ (ఫయాజ్), పుల్లి బేగం (రహమాన్), నజేవీన్ సుల్తాన్ అతిక్, కొంతం మంజుల మురళి లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరందరికీ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తాహిర్ బిన్ అందాన్, గడుగు గంగాధర్, నిజాంసాగర్ డిస్ట్రిబ్యూటరీ మాజీ చైర్మన్ యాల్ల సాయిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఆర్మూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయిబాబాగౌడ్, మామిడిపల్లి మాజీ చైర్మన్ జ్యోతి మారుతి రెడ్డి, బాబా ఖాన్, గిరి, కోలా వెంకటేష్, అజ్జు భాయ్, ఫయుమ్, మీర్స్ మాజీద్, సలీం, బాలకిషన్, మీసాల రవి, జిమ్మీ రవి, ఉపేందర్, రాజు భాయ్, శ్రీకాంత్, మురళి, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలను విజయవంతం చేయాలి

### అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 26:**
రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ నెల 26 నుంచి మార్చి 1 వరకు నిర్వహించే ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలను విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ పిలుపునిచ్చారు. వారోత్సవాలను పురస్కరించుకుని లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో రూపొందించిన గోడప్రతులను సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ, "మేక్ ఎ రైట్ స్టార్ట్: బికమ్ ఫైనాన్షియల్లీ స్మార్ట్" అనే థీమ్ తో ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాలు నిర్వహించనున్నామని అన్నారు. ప్రధానంగా 'పొదుపు, చక్రవడ్డీ శక్తి' పై విద్యార్థులకు వ్యాస రచన పోటీల తో పాటు స్లోగన్లు, డిజిటల్, సైబర్ భద్రత, పోస్టర్ రూపకల్పన అనే అంశా లపై పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. విజేతలను రాష్ట్ర స్థాయికి పంపుతామన్నారు. ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో భాగంగా ఈ నెల 27 న జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ మైదానం నుండి ప్రగతి హాస్పిటల్ వరకు 2కె నడక, 28 న ఆర్థిక అక్షరాస్యత శిబిరం, 29 న అన్ని పాఠశాలలు, కళాశాలలో విద్యార్థులతో సమావేశమై ఆర్థిక అక్షరాస్యత ప్రాముఖ్యతపై ప్రసంగాలు, కార్యక్రమాలు ఉంటాయని ఎల్.డీ.ఎం వివరించారు. పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (యూ.టీ) కిరణ్మయి, జెడ్పి సీ.ఈ.ఓ ఉషా తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 61 ఫిర్యాదులు

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 26:**
ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 61 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, అదనపు కలెక్టర్ (యూ.టీ) కిరణ్మయి, జెడ్పి సీఈఓ ఉష, డీఆర్డీఓ సాయాగౌడ్, నిజామాబాద్ ఏ.సీ.పీ రాజా వెంకట్ రెడ్డిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.



కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

## యూనివర్సిటీ అభివృద్ధి కోసం విద్యార్థి సంఘాలు కలిసికట్టుగా పనిచేయాలి

### పి.డి.ఎస్.యూ రౌండ్ టేబుల్ సమావేశంలో తే. యూ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.పున్నయ్య



**తెలంగాణ యూనివర్సిటీ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 26:**
పెండింగ్ లో ఉన్న సుమారు 7000 వేల కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ & స్కాలర్షిప్స్ లను వెంటనే విడుదల చేయాలని , పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు పెంచాలని, యూనివర్సిటీ అభివృద్ధి కోసం ఐక్య పోరాటాలు నిర్వహణ కై నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశం తెలంగాణ యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ లో నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ (సి) డా.దత్త హరి .SFI యూనివర్సిటీ అధ్యక్షులు ప్రసాద్, MSF యూనివర్సిటీ కన్వీనర్ దినేష్ , BVM యూనివర్సిటీ ఇంచార్జ్ సూరజ్ ,PDSU నాయకులు ప్రిన్స్,దేవిక, రవీందర్, అక్షయ్ ,బిందు, అనూష, ప్రవిన,నవ్య,రాజేష్ నితిన్ తదితరులు పాల్గొన్నారు .

## హంగ్రీళ్ళ స్పోర్ట్స్ క్లబ్ ప్రారంభం




**మాక్లూర్,ప్రజాజ్యోతి,ఫిబ్రవరి 26**
మండలంలోని మాణిక్ భండారు శివారులో గల హంగ్రిళ్ల స్పోర్ట్స్ క్లబ్ ను నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా,ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కూమార్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి స్పోర్ట్స్ క్లబ్ ను ప్రారంభించారు.ఈ సందర్బంగా స్పోర్ట్స్ క్లబ్ యజమాని మాట్లాడుతూ స్పోర్ట్స్ క్లబ్ లో బ్యాడ్మింటన్,స్నూకర్,క్రికెట్,క్యారమ్ బోర్డ్,తదితర గేమ్స్ ఉన్నాయని తెలిపారు.అలాగే మల్టీ కాసిన్ రెస్టారంట్ ఉన్నదని తెలిపారు.ఈ కార్యక్రమం లో అశోక్ గౌడ్,గిరీష్,కుటుంబ సభ్యులు, కాంగ్రెస్, బీజేపి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగ కొనసాగుతున్న శ్రీ వారి బ్రహ్మోత్సవాలు

**మాక్లూర్,ప్రజాజ్యోతి,ఫిబ్రవరి 26**
మాక్లూర్ మండలం మామిడిపల్లి శివారులో గల శ్రీ అపురూప వెంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు అంగరంగా వైభవంగా నిర్వహిస్తున్నారు. ఐదవ,రోజు పురస్కరించుకొని హయగ్రీవ హోమం నిర్వహించారు.సాయంకాల సమయంలో విష్ణు నామ స్తోత్రములు,అశ్వ వాహన సేవలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అమృత లత,వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి,రమాదేవి,ప్రభ మేడం,తదితరులు పాల్గొన్నారు.





# ఈవీఎం గోడౌన్ ను సందర్శించిన కలెక్టర్



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 26:**
జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సోమవారం సందర్శించారు. రానున్న పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు ఈవీఎం గోడౌన్ లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ఫస్ట్ లెవెల్ చెకింగ్ (ఎఫ్.ఎల్.సి) ప్రక్రియను ఇటీవలే నిర్వహించిన విషయం విదితమే. తాజాగా నిజామాబాద్ జిల్లాకు అదనంగా 510 బ్యాలెట్ యూనిట్లను కేటాయించారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ సోమవారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల సమక్షంలో కొత్తగా కేటాయించబడిన బ్యాలెట్ యూనిట్లను తెరిచారు. వాటి పనితీరు పరిశీలనకై ఎఫ్.ఎల్.సి ప్రక్రియ నిర్వహించేందుకు వీలుగా ఈ.సి.ఐ.ఎల్ నుండి వచ్చిన 13 మంది ఇంజినీర్లతో కూడిన బృందంతో కలెక్టర్ భేటీ అయ్యారు. బీ.యుల ప్రాథమిక పరిశీలన ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని, వాటి పనితీరును పూర్తి స్థాయిలో పరిశీలన జరపాలని సూచించారు. ఎఫ్.ఎల్.సి ప్రక్రియను కలెక్టర్ పర్యవేక్షించి, ఎన్నికల సంఘం నిబంధనలు తు.చ తప్పకుండా పాటించాలని, బ్యాలెట్ యంత్రాల విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా ఉప ఎన్నికల అధికారిణి కృష్ణవేణి, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, సాత్విక్, సంతోష్, సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

## తెలంగాణ విశ్వవిద్యాలయ పరిధిలో పీజీ, ఇంటిగ్రేటెడ్ మూడవ రోజు పరీక్షలు ప్రశాంతం

**తెలంగాణ యూనివర్సిటీ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 26:**
తెలంగాణ విశ్వవిద్యాలయం మరియు అనుబంధ కళాశాలల పీ.జీ. మొదటి సెమిస్టర్ ( ఎంఏ, /.ఎం. కాం / ఎం. ఎస్. డబ్ల్యూ / ఎం ఎస్సి/ ఎంబీఏ./ ఎంసీఏ) మరియు ఐదు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ కోర్స్ ల ( ఏ.పి.ఈ/ ఐ.పి.సిహెచ్ / ఐఎంబీఏ/)7వ, సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలు మూడవ రోజు ప్రశాంతంగా ముగిసినాయి . ఈరోజు గిరిరాజ్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ పరీక్ష కేంద్రాన్ని ఆడిట్ సెల్ డైరెక్టర్ ఆచార్య ఘంటా చంద్రశేఖర్ తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేసినారు. ఈ రోజు జరిగిన పరీక్షకు ఉదయం 1911 మంది విద్యార్థులకు 1801 మంది విద్యార్థులు హాజరయ్యారు 110 మంది విద్యార్థులు గైరాజరయ్యారు. ఈ పీజీ పరీక్షలు, ఎలాంటి అవాంఛనీయ సంఘటన లేకుండా తెలంగాణ వర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, తెలంగాణ వర్సిటీ బిక్నూర్ సౌత్ క్యాంపస్,గిరిరాజ్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ నిజాంబాద్, గవర్నమెంట్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల కామారెడ్డి,గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ బాన్సువాడ, గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ డిగ్రీ ఆర్మూరు. ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ బోధన్ సెంటర్లలో జరుగుతున్నాయని ఆడిట్ సెల్ డైరెక్టర్ ఘంట చంద్రశేఖర్ గారు తెలిపారు



# న్యాయవాద పరిషత్ ఆధ్వర్యంలో " వీరసావర్కర్ స్మృతి దివస్

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 26:**
స్వతంత్ర సమరయోధుడు .వీరసవర్కర్ వర్ధంతి సందర్భంగా బార్ అసోసియేషన్ నిజామాబాద్ మరియు న్యాయవాది పరిషత్ ఆధ్వర్యంలో స్మృతి దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బార్ అసోసియేషన్ అధ్యక్షులు దేవిదాస్ చందక్ గారు మాట్లాడుతూ స్వతంత్ర పోరాటంలో ఒక ఉప్పెనగ వెలిగినటువంటి వ్యక్తి వీరసావర్కర్ అని, న్యాయవాదిగా ప్రయాణాన్ని కొనసాగిస్తూ స్వతంత్ర పోరాటంలో నిబద్ధతతో అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు, అండమాన్ నికోబార్ జైల్లో కఠిన కారాగార శిక్షను అనుభవించడం జరిగింది. స్వతంత్రం కోసం వీరమరణం




పొందినటువంటి మహోన్నతమైనటువంటి వ్యక్తి అని కొనియాడారు. ఇలాంటివారిని యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చీఫ్ టిఫిన్ కౌన్సిల్ రాజ్ కుమార్ సుబేదార్ న్యాయవాద పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శి జగన్ మోహన్ గౌడ్,న్యాయవాదులు బిట్ల రవి, ఉదయ్ కృష్ణ, వసంతరావు, శరత్ చంద్ర, పిల్లి శ్రీకాంత్ ,కేశవరావు, నారాయణ, గోవర్ధన్,రాజు వెంకటేష్, నారాయణదాసు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ వాణిజ్య సంస్థ wto సమావేశాలలో పాల్గొన్న కోటపాటి

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 26:**
యునైటెడ్ అరబ్ ఎమి గ్రేడ్స్ లోకి అబుదాబి లో ఈరోజు ప్రారంభమైన ప్రపంచ వాణిజ్య సంస్థ ఆధ్వర్యంలో 13వ ప్రపంచ మంత్రుల స్థాయి సమావేశం ప్రారంభమైనది అనేక దేశాల వాణిజ్యమంత్రులు NGO సంస్థల ప్రతినిధులు హాజరైనారు



భారతదేశం ప్రపంచ వాణిజ్య సంస్థలో భాగస్వామిగా ఉన్నది కాబట్టి ఇక్కడ తీసుకునే నిర్ణయాలు భారతదేశంలోని అనేక వర్గాల పై ప్రభావం చూపుతుంది ముఖ్యంగా అభివృద్ధి చెందిన దేశాలకు అనుకూలంగా WTO చట్టాలు ఉన్నాయి అభివృద్ధి చెందుతున్న దేశాల హక్కులు హరించబడుతున్నాయి ముఖ్యంగా వెనుకబడిన దేశాల ఉత్పత్తులు అనుమతించడం కోసం అభివృద్ధి చెందిన దేశాలు అనేక ఆంక్షలు పెట్టి ఎగుమతులను నియంత్రిస్తున్నాయి ఇంకొక వైపు అభివృద్ధి చెందిన దేశాల తమ తమ కార్పొరేట్ శక్తుల ద్వారా విపరీతమైన దిగుమతులు చేసుకొని భారత్ లాంటి దేశాలలో రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు కాకుండా చూస్తూ కంపెనీలు లాభాలు గడిపేస్తున్న నేపథ్యాలంలో భారత్ దేశ ప్రభుత్వం మన దేశ రైతులు కుబేర పరిశ్రమలు వీధి వ్యాపారుల రక్షణ కోసం గట్టిగా పోరాడాలని లేదాWTO నుండి బయటకి రావాలని కోటపాటి నరసింహనాయుడు అబుదాబి వేదికగా డిమాండ్ చేశారు అదేవిధంగా ఆహార రంగం ఉద్యోగాలు మందులపై ఉన్న ఆంక్షలు సడలించి స్థిరమైన అభివృద్ధిని కాంక్షించే విధంగా WTO నిర్ణయాలు ఉండాలని డిమాండ్ చేశారు. దఅభివృద్ధి చెందిన దేశాలు విధిస్తున్న ఆంక్షలు ముఖ్యంగా రైతులకు ఇచ్చే సబ్సిడీలు బంద్ చేయాలని దానివలన రైతులు వ్యవసాయం మానుకొని పరిస్థితి నెలకొందని సభ్యులకు కోటపాటి వివరించారు. వెనుకబడిన భారత్ నుండి లక్షలాది సంఖ్యలో గల్ఫ్ దేశాలలో అదేవిధంగా అభివృద్ధి చెందిన దేశాలలో ఉన్న ఇండియన్ వర్క్స్ హక్కులు పరిరక్షించబడాలని కోరారు కోటపాటితో పాటు కర్ణాటక నుంచి కురుగురు శాంత కుమార్ కేరళ నుండి బిజు లు సంయుక్త కిషన్ మోర్చా తరపున పాల్గొన్నారు .

# దుకాణాలు నియమ నిబంధనలు పాటించాలి

***నిజామాబాద్ జిల్లా పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ వెల్లడి***

నిజామాబాద్ అర్బన్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి26: నిజామాబాద్ పోలీస్ కమీషనరేటు పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలో అర్ధరాత్రి వరకు ఎలాంటి సమయపాలన నిర్వహించకుండా అనేక వ్యాపార సాముదాయాలు తెరిచిఉంటు న్నాయి. ఇలా వ్యాపార సాముదాయాలు తెరిచిఉండడం వలన నేరాలు చేసేవ్యక్తులకు అడ్డాలుగా మారు తున్నాయి. దీనిని దృష్టిలో ఉంచుకొని ఈ వ్యాపార సాముదాయాలు నిలువరించడానికి సెక్షన్ 133 ( 1 ) ( బి ) , ( ఎఫ్ ) ( i ) సి.ఆర్. పి.సి అమలులోకి తీసుకురావడం జరుగుతుంది. రాత్రి 10:30 గంటలలోపు వ్యాపార సాముదాయాలు మూసివేయాలి. ఇందుకోసం ప్రత్యేకంగా ఎన్ఫోర్స్మెంటు వర్క్ నిర్వహించాలని నిజామాబాద్ పోలీస్ కమీషణర్ గారు జిల్లాలోని ఎస్.ఐలకు, సి.ఐ లకు, ఎ.సి.పిలకు అదేశాలు జారీచేయడం జరిగింది. ఇందుకోసం గత 1 వారం నుండి జిల్లా పోలీస్ శాఖ స్పెషల్ డ్రైవ్ పై ప్రత్యేక దృష్టి సారించింది. దీనిలో భాగంగా ఇప్పటి వరకు నిజామాబాద్ డివిజన్ లో 5 దుకాణాల పై కేసు నమోదు చేయడం జరిగింది. దీనిలో లిఇద్దరు దుకాణాల యాజమానులకు 4 రోజులు జైలు శిక్ష పడింది.లి బోధన్ డివిజన్ లో 2 కేసులు నమోదు చేయడం జరిగింది. ఈ దుకాణాలు రాత్రుల్లో ఎక్కువ సమయం వరకు తెరిచి ఉన్నందువలన యువత ఈ స్థలాలలో గుమ్మిగూడి ఉంటున్నారు. దీని ద్వారా సాధారణ ప్రజలకు చాలా ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఇదే కాకుండా వేరే ప్రాంతాలకు చెందిన నేరస్థులు కూడా ఈ సాముదాయాల దగ్గర ఉంటూ నేరాలకు పాల్పడుతున్నారు. కావున ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండాలని మరియు నేరాలను కంట్రోల్ చేయాలనే ఉద్దేశ్యంతో ఈ స్పెషల్ డ్రైవ్ చేపట్టడం జరిగింది. లిసెక్షన్ 133 ( 1 ) ( బి ), (ఎఫ్ ) (i) సి.ఆర్.పి.సి లో క్షుణ్ణంగా వివరించండింది. కావున దీనిలో భాగంగా సెక్షన్ 133 సి.ఆర్.పి.సి లో సమయములను ఉల్లంఘిస్తూ పబ్లిక్ న్యూసెన్స్ మరియు నేరాలకు అడ్డాలుగా మారుతున్నట్టువంటి దుకాణాలను శాశ్వతంగా మూసివేయడానికి నిజామాబాద్ పోలీస్ కమీషనర్ గారు ఆదేశాలు జారీ చేయబోతున్నారు.

# తెలంగాణ విశ్వవిద్యాలయంలో అంతర్ కళాశాలల క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



తెలంగాణ యూనివర్సిటీ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 26:
తెలంగాణ విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల ఉమెన్ క్రికెట్ టోర్నమెంట్ ను తెలంగాణ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య ఎం. యాదగిరి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం రిజిస్ట్రార్ ఆచార్య ఏం యాదగిరి మాట్లాడుతూ క్రీడలు ప్రతి వ్యక్తి మానసిక వికాసానికి ఉపయోగపడతాయని, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని క్రీడలను ప్రతి ఒక్కరూ తమ దిన చర్యలో భాగంగా అభ్యసనం చేయాలన్నారు. తెలంగాణ వర్సిటీలో క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించుటకు క్రీడా సౌకర్యాలను పెంపొందిస్తామని హామీ ఇచ్చారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభ కార్యక్రమానికి కళాశాల ప్రధాన చార్యులు, ప్రొఫెసర్ ఆరతి, చీఫ్ వార్డెన్ డాక్టర్ మహేందర్ రెడ్డి, తెలంగాణ వర్సిటీ స్పోర్ట్స్, డైరెక్టర్ డాక్టర్ జి. బాలకిషన్ డాక్టర్ బి.ఆర్ నేత తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



**ఎర్గట్ల ప్రజాజ్యోతి ఫిబ్రవరి 26:**
మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం 20 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా అధికారులకు ప్రజాప్రతినిధులకు లబ్ధిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మహమ్మద్ యూసుఫ్, ఎంపీపీ ఉపేందర్ రెడ్డి, జెడ్పీటిసి గుల్లే రాజేశ్వర్,ఆడేపు గంగ ప్రసాద్, ఆర్ఐ సదానంద్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గుంటెపోటుతో తల్లి మృతి

## అంత్యక్రియలు ముగిసాక కుమారుడు హఠాన్మరణం

మెదక్,ఫిబ్రవరి26 : జిల్లాలో హృదయవిదారక ఘటన చోటుచేసుకుంది. తల్లి గుండెపోటుతో చనిపోయింది. తల్లి మరణాన్ని తట్టుకోలేని కుమారుడికి.. ఆమె అంత్యక్రియలు ముగిసిన కాసేపటికే గుండెపోటు వచ్చి ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన మెదక్ జిల్లాలోని కౌడిపల్లి మండల కేంద్రంలో చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళ్తే.. కౌడిపల్లి కి చెందిన దొంత లలిత(70) ఆదివారం గుండెపోటుతో మృతి చెందారు. అదే రోజు సాయంత్రం లలిత అంత్యక్రియలు నిర్వహించారు. లలిత మృతితో ఆమె కుమారుడు నరేందర్(45) తీవ్ర ఒత్తిడికి లోనయ్యాడు. నరేందర్‌కు కూడా సోమవారం తెల్లవారుజామున గుండెపోటు వచ్చి ప్రాణాలు కోల్పోయాడు. తల్లీకుమారుడు 24 గంటల వ్యవధిలోనే చనిపోవడంతో ఆ కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. నరేందర్ భార్యా, పిల్లల రోదన ప్రతి ఒక్కరినీ కంటతడి పెట్టించింది.